**Sakshi**

# 16 నుంచి ఐఏఎఫ్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## వైఎస్సార్ జిల్లాలో ఏడు జిల్లాల అభ్యర్థుల ఎంపిక

**కడప కోటిరెడ్డి సర్కిల్:** స్టెప్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు వైఎస్సార్ జిల్లాలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు స్టెప్ సీఈవో మమత తెలిపారు. బుధవారం కడపలోని స్టెప్ సీఈవో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మెడికల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఈనెల 16, 17వ తేదీల్లో రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం, యానాం జిల్లాల అభ్యర్థులు రాత, ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరుకావాలన్నారు. ఎయిర్‌ఫోర్స్ సెక్యూరిటీ ఉద్యోగానికి 18,19 తేదీల్లో కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల అభ్యర్థులు, కర్నూలు, అనంతపురం, ప్రకాశం,యానాం జిల్లాల అభ్యర్థులు 20, 21వ తేదీల్లో పరీక్షకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఉదయం 5 గంటలకే ఎంపిక స్థలానికి చేరుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్ తత్సమాన పరీక్ష పాసైన సర్టిఫికెట్, రెండేళ్ల ఒకేషనల్ కోర్సు పూర్తిచేసిన వారు సర్టిఫికెట్ల నాలుగు సెట్ల జిరాక్స్, ఒరిజినల్ తీసుకురావాలన్నారు.